అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 232 | 01-10-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..

## ట్రంప్ డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాం

లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులకు ఉద్వాసన

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా

# సద్దుల బతుకమ్మ

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు





2 లో..

సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం

# దుకాణాల బంద్

**దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్**

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు.



వార్త 2లో

## బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## పీపుల్ వెల్ఫేర్


# పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



2 లో..

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు.



## హామీలన్నీ గాలికి

# ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

2 లో..

తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసం గించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..



ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

**రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



2 లో..

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

## కరూర్ ఘటన కలచివేసింది

**నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి**

**టివికె నేత విజయ్ వీడియో సందేశం**

చెన్నై, అక్షరకలం ప్రతినిధి



కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు.

# ట్రంప్ డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాం

## లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులకు ఉద్వాసన

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా ప్రభుత్వ చరిత్రలోనే అతిపెద్ద సామూహిక రాజీనామాకు రంగం సిద్ధమైంది. అధ్యక్షుడు ట్రంప్ తీసుకొచ్చిన డిఫర్డ్ రిజిగ్నేషన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం నుంచి లక్ష మందికి పైగా ఫెడరల్ ఉద్యోగులు విధులకు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం మొత్తం 2,75,000 మంది ఉద్యోగులపై ప్రభావం చూపుతుందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు. ఈ రాజీనామా పథకం కింద 2 లక్షల మంది ఉద్యోగులు పని చేయకుండానే ఎనిమిది నెలల వరకు పూర్తి జీతభత్యాలు పొందే అవకాశం ఉంది. సెనేట్ డెమొక్రాట్ల నివేదిక ప్రకారం, ఈ కార్యక్రమానికి 14.8 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. అయితే, దీర్ఘకాలంలో ఇది ఏటా 28 బిలియన్ డాలర్లు ఆదా చేస్తుందని, చరిత్రలోనే ఇది అత్యంత సమర్థవంతమైన ఉద్యోగుల తగ్గింపు ప్రణాళిక అని పరిపాలన అధికారులు వాదిస్తున్నారు. ఉద్యోగులకు ఎలాగూ జీతాలు చెల్లించాల్సి ఉన్నందున, ప్రభుత్వానికి అదనపు భారం లేదని శ్వేతసౌధం పేర్కొంది. ఈ రాజీనామా కార్యక్రమంపై కార్మిక సంఘాలు కోర్టులో దావా వేశాయి.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

## దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు. మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

## ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం

## ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

## స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం

## సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

## ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి

## డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి

## నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్

## నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**









నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# రాష్ట్రాన్ని అప్పల కుప్పగా చేసింది మరిచారా

## మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

## బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్–బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలం గాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

## తాజాగా మరో రూ.1420 పెరుగుదల

## లక్షా 61వేలకు చేరిన కిలో వెండి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

# ఆగివున్న ఆటోను ఢీకొన్న లారీ

## ఒకే కుటుంబానికి చెందిన

## ముగ్గురు దుర్మరణం

**కర్నూలు**

పత్తికొండలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ఆటోను లారీ ఢకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుగ్గలి మండలం ముకెల గ్రామానికి చెందిన భూమిక (26), నితిక (5) తల్లీకూతుళ్లు. వారిద్దరూ శిరీష (30)తో కలిసి పండుగ సరుకుల కోసం పత్తికొండకు వచ్చారు. పండుగ, సరుకులు తీసుకుని తమ గ్రామమైన ముక్కెళ్ల గ్రామానికి వెళ్లడానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గం మధ్యలో బియ్యం లోడుతో వెళు _న్న లారీ బ్రేకులు ఫెయిలై ఆటోను ఢకొ?ట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

## ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

## హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి



పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్సలు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్సల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.



# ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

## ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు

**వాషింగ్టన్**

ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్-ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్‌ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఎ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలిడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఎ-1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

# కరూర్ ఘటనపై తప్పుడు వార్తల ప్రసారం

## తమిళ యూ ట్యూబర్ అరెస్ట్

**చెన్నై,**

తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే చీఫ్ విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఓ యూట్యూబర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో తమిళనాడు యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్ ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అతడు రెడ్‌పిక్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై తన ఛానల్‌లో తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చా యి. దీంతో ఆయన్ని అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తాజాగా తెలిపారు. ఈ ఘటనపై తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్న మరో 25 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

## నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు

## శాశ్వత పరిష్కాం చూపాలన్న సిపిఎం

**విజయవాడ,**

కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.

# పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

## ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు

## గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు

**అమరావతి,**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే పక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

# హెచ్-1బీ లాటరీ విధానంలో మార్పులు

## డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ప్రతిపాదనలు



**వాషింగ్టన్**

హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు. హెచ్-1బీ వీసా ల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ పక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసా పై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. నుంచి ఈ పక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

# సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## చేసిన పనులు చెప్పుకుంటేనే తెలిసేది

## పార్టీ నేతలతో బాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి,**

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రాచుర్యం దక్కేలా చేయాలన్నారు. పథకాలను ఎవరికి వారు తమ సొంతం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అప్పుడే చేసిన పనులు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. మంగళవారం సీఎం వారితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. జీఎస్టీ



సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. వచ్చే ఎన్నికల్లో ఇంతకు మించి అన్నట్లుగా విజయం సాధించాలన్నారు. అందుకు కూటమి పార్టీలన్నీ తమ పరిధిలో బలపడాలన్నారు. ఎవరికి వారు కలుపుకుని పోవాలన్నారు. ప్రజల్లో విశ్వాసం కలిగించాలని కూడా సూచించారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది.. కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు సీఎం చంద్రబాబు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా.. స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం.. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలి.. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5,,500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని చంద్రబాబు తెలిపారు.. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఇక, జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. సూపర్ సిక్స్-సూపర్ హిట్ దీన్ని ప్రజలకు చెప్పాలి? ఓనర్ షిప్ తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు తెలిస్తే? ప్రజలు మనవైపే నిలుస్తారు. ప్రజలు మనవైపు ఉంటే? రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుతమైన విజయాన్ని కట్టబెట్టారు. అంతకు మించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

## ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు

## తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య

**హైదరాబాద్,**

సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. పంజాబ్ నుండి ఆంధ్రప్రదేశ్‌కి కేటాయింపుపై, ఇక్కడి సీనియర్ అధికారుల మద్దతు, మార్గదర్శకత్వం నాకు గొప్ప స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు తెలంగాణ పోలీస్ మేము మా ఇల్లుగా భావిస్తున్నాం అని జితేంద్ర పేర్కొన్నారు. తమ పదవీకాలంలో సాధించిన విజయాలను చెబుతూ.. గత 15 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా ఉన్నాయి.. నేరాలు అదుపులో ఉన్నాయి. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, అంతర్రాష్ట్ర ముఠాలు, బెట్టింగ్ రాకెట్లు ఇలా అన్ని కంట్రోల్ చేశామన్నారు. తన కుటుంబానికి, సీనియర్ అధికారులు, స్నేహితులు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జితేంద్ర చివరగా.. తెలంగాణ పోలీస్ అభివృద్ధి కొనసాగాలి. నిరంతర శిక్షణ, సాంకేతికత, మానవ సామర్థ్యాల వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలని అన్నారు.డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. సైబర్ క్రైమ్ నార్కోటిక్స్ కఠిన చర్యలు చేపట్టామని డిజిపి జితేందర్ తెలిపారు. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశామని అన్నారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో అనేక నేరాలు ఛేదించామని, కొన్ని సమస్యలను మానవతాకోణంలో పరిష్కరించామని చెప్పారు. బాధితులకు అండగా ఉండేందుకు పోలీసుశాఖ ఎల్లప్పుడూ సిద్ధం అని కొత్త డిజిపి శివధర్ రెడ్డికి వివిధ విభాగాల్లో చాలా అనుభవం ఉందని తెలియజేశారు. తన అనుభవంతో అద్భుతంగా విధులు నిర్వహిస్తారని భావిస్తున్నానని అన్నారు. తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 33 ఏళ్ల పాటు పోలీసు సర్వీసులో ఉన్నానని, నేషనల్ పోలీస్ అకాడమిలో తనను ఎపి కేడర్ కు కేటాయించారని అన్నారు. ఇక్కడి అధికారులు తనకు ఎంతో సహకరించారని, డిజిపిగా ఉన్న 15 నెలల్లో శాంతిభద్రతలు అదుపులోకి తెచ్చానని చెప్పారు. రాష్ట్రంలో నేరాల రేటు తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామని, రాష్ట్ర పోలీసులకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని కొనియాడారు. కామారెడ్డి, నిజామాబాద్ వరదల్లో అనేకమంది ప్రాణాలను కాపాడామని, నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నేరాల కట్టడికి నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ మాఫియాపైనా లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, నేరాల ఛేదనలో టెక్నాలజీ చాలా కీలకంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 లక్షల సిసి కెమెరాలతో నిఘా ఉందని, సంచలనం సృష్టించిన పలు కేసులను 48 గంటల్లోనే ఛేదించామని స్పష్టం చేశారు. మరణించిన తల్లిని గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది




గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

**నిజామాబాద్,**

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. దీనితో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷-లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

# ప్రేమ వ్యవహారంలో దారుణం

**జగిత్యాల,**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలుమార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు. అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు నిందితులు నథారి వినంజీ, శాంత వినంజీ, జలాల్‌పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

**విజయవాడ,**

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

# సొంతూళ్లకు జనం ప్రయాణం

## కిటకిటలాడిని జూబ్లీ బస్ స్టాండ్

**హైదరాబాద్,**

దసరా పండగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో జూబ్లీ బస్టాండ్ జేబీఎస్ కిటకిటలాడుతోంది. నగరవాసులు కుటుంబ సమేతంగా ప్లలెలకు బయలుదేరి వెళ్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్, సికింద్రాబాద్, రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ నెలకొంది. పండగ నేపథ్యంలో మరికొన్ని రోజులు ఈ రద్దీ కొనసాగే పరిస్థితులున్నాయి. మరోవైపు ప్రైవేటు, సొంత వాహనాల్లోనూ పెద్దఎత్తున గ్రామాలకు వెళ్తున్నారు. దీంతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. పలు ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు. దీంతో నగరంలో ఆయా ప్రాంతాలకు చేరుకునేందుకు ప్రజలు నానా హైరానా పడ్డారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

**హైదరాబాద్**

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

# కృష్ణా నదికి వరదపోటు

**విజయవాడ**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ధాటికి కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలటంతో నది పరివాహా ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. అయితే అవనిగడ్డ నియోజకవర్గంలో పులిగడ్డ ఆక్విడి÷-టకెను, కే. కొత్తపాలెం వద్ద వరద ప్రవాహాన్ని, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే తొట్ల వల్లూరు, నాగాయలంక, మోపిదేవి మండలాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ వెల్లడించారు. నది పరివాహక ప్రాంతం లోపల గ్రామాల్లోని ప్రజలనను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

## ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**

బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷-దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎ÷-లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

**ఖాట్మాండు,**

నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా మరియు మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓప్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరు కావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది. సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో రెండు రోజుల్లో సుమారు 73మంది మరణించారు. పార్లమెంట్, ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. దీంతో నేపాల్ ప్రధాని కె.పి. శర్మఓలి రాజీనామా చేశారు.

# కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

**శ్రీనగర్,**

జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీయమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం (యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తామని, ఇది మూడు దశల పక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

# ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

**న్యూఢిల్లీ,**

సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహరా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని



వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు. ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి



మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు. ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు. భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.



# బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా మిథున్ మన్హాస్

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగుపెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు. 1979



అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి






గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్?లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి. అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

# హరిస్ రవూఫ్ భారత్ కోసం పనిచేసే ఓ రా ఏజెంట్

కేవలం 14 రోజుల్లోనే, పాకిస్తాన్ జట్టు టీమిండియా చేతిలో మూడు ఘోర పరాజయాలను చవిచూసింది. వివాదాలు, ఉద్రిక్తతల మధ్య ఆడిన 2025 ఆసియా కప్‌లో, టీం ఇండియా ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఇది టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. ఫైనల్‌లో పాకిస్తాన్ తరపున అత్యంత చెత్త బౌలర్‌గా నిరూపితమైన హారిస్ రవూఫ్‌పై అభిమానుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అతని తొలగింపునకు డిమాండ్లు వస్తున్నాయి. పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్ బాబర్ అజామ్ చేసిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది. రవూఫ్‌ను భారతీయ గూఢచారి అని పిలుస్తోంది. సెప్టెంబర్ 28వ తేదీ ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో, టీమ్ ఇండియా పాకిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో, టీమిండియా 9వ సారి ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకుంది. పాకిస్తాన్ ఇతర బౌలర్లు పటిష్ట ప్రదర్శన ఇచ్చి టీమ్ ఇండియాకు సమస్యలను సృష్టించగా, ఫాస్ట్ బౌలర్ రౌఫ్ ఘోరంగా ఓడిపోయాడు. రౌఫ్ కేవలం 3.4 ఓవర్లలో 50 పరుగులు ఇచ్చి వికెట్ కూడా తీయలేకపోయాడు. చివరి ఓవర్‌లో అతను 10 పరుగులు డిఫెండ్ చేయాల్సి వచ్చింది. కానీ, అతను అలా చేయడంలో విఫలమయ్యాడు. టోర్నమెంట్ ప్రారంభంలో, భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో రవూఫ్ తన అసభ్యకరమైన భాష, రెచ్చగొట్టే హావభావాలతో ఇప్పటికే వివాదాల్లో చిక్కుకున్నాడు. అయితే, మైదానంలో అతని ప్రదర్శన పాకిస్తాన్ జట్టుకు సహాయం చేయలేకపోయింది. దీంతో అతను విమర్శలకు గురయ్యాడు. ఇంతలో, ఫైనల్ తర్వాత, బాబర్ అజామ్‌కి ఆపాదించబడిన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ స్క్రీన్‌షాట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రవూఫ్ భారత నిఘా సంస్థ %=ూాజౌ%కి గూఢచారి అని ఆరోపించింది. పాకిస్తాన్ ప్రభుత్వం దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది.

# ఫీజును ఇండియన్ ఆర్మీకి ఇచ్చిన సూర్యా

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఫైనల్ గెలిచిన తర్వాత, పాకిస్తాన్ మంత్రి చేతుల మీదుగా ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించడానికి టీం ఇండియా నిరాకరించింది. దీని తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నుంచ ఒక ప్రకటన వెలువడింది, దీనిలో నిజమైన ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వద్ద ఉందో ఆయన వెల్లడించారు. మ్యాచ్ జెంటేషన్ తర్వాత, టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అభిషేక్ శర్మతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, అక్కడ వారు అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీని అంగీకరించకపోవడం గురించి మాట్లాడుతూ, "నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి,



ఒక ఛాంపియన్ జట్టు ట్రోఫీని తిరస్కరించడం నేను ఎప్పుడూ చూడలేదు. మాకు అలా చేయడం చాలా కష్టం, సులభం కాదు. మేం వరుసగా మంచి మ్యాచ్‌లను గెలిచాం మరియు మేము ఈ ట్రోఫీకి అర్హులం. నేను ఎక్కువ చెప్పనవసరం లేదు, ఎందుకంటే మేం టోర్నమెంట్‌ను అద్భుతంగా ముగించాము."ఆసియా కప్ ట్రోఫీ గురించి సూర్యకుమార్ యాదవ్ ఇలా అన్నాడు, "నాకు, ట్రోఫీ నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంది. నా జట్టులోని 14 మంది ఆటగాళ్లు, సహాయక సిబ్బంది నా వద్ద ఉన్న నిజమైన ట్రోఫీ. నాకు, నిజమైన ట్రోఫీ ఆసియా కప్ ప్రారంభం నుంచి మాకు మద్దతు ఇచ్చిన వ్యక్తులే. మేము ఎప్పటికీ నాతో నిలిచి ఉండే మంచి జ్ఞాపకాలతో ఇక్కడి నుంచి బయలుదేరుతున్నాము." గెలిచిన తర్వాత, పెద్ద తెరపై ఇలా రాశారని సూర్యకుమార్ యాదవ్ అన్నారు: "భారతదేశం, 2025 ఆసియా కప్ ఛాంపియన్లు, మీరు దాని కోసమే ఆడుతున్నారు." అని రాశారని ఆటగాళ్లందరూ దీనికి అంగీకరిస్తారని భావించాడు. అభిషేక్ శర్మ దానికి తల ఊపాడు. విజేత ఎవరని అక్కడే ఉన్న పాకిస్తాన్ మీడియాప్రతినిధిని అడిగాడు సూర్య, అతను కూడా మీరే అని చెప్పాడు. దీనికి సూర్య నవ్వుతూ స్పందిస్తూ "చూడండి, అతను అవును అని కూడా చెప్పాడు" అని అన్నాడు. ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యను టీం ఇండియా ప్రవర్తన గురించి ప్రశ్నించాడు, భారతదేశం పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని లేదా సల్మాన్ అలీ అఘాతో ఫోటోషూట్ చేయలేదని పేర్కొన్నాడు. పాకిస్తాన్ జర్నలిస్ట్ ప్రశ్నకు సూర్య రోహిత్ శైలిలో స్పందించాడు. మ్యాచ్ తర్వాత ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యకుమార్ యాదవ్‌ను ఇలా అడిగాడు, "ఈ టోర్నమెంట్ అంతటా మీరు పాకిస్తాన్ జట్టుతో ప్రవర్తించిన విధంగా, మీరు కరచాలనం చేయలేదు, ట్రోఫీ కోసం ఫోటోషూట్ చేయలేదు, అప్పుడు మీరు విలేకరుల సమావేశం నిర్వహించారు, క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిన మొదటి కెప్టెన్ మీరేనని మీరు అనుకుంటున్నారా?"సూర్యకుమార్ యాదవ్ మొదట "నువ్వు మాట్లాడాలనుకుంటున్నావా లేదా?" అని అడిగాడు. తర్వాత, నవ్వుతూ, ఒక మీమ్ వీడియో శైలిలో, "నువ్వు కోపంగా ఉన్నావా? నాకు ఆ ప్రశ్న కూడా అర్థం కాలేదు" అని అన్నాడు. సూర్య స్పందన అక్కడున్న వారందరినీ నవ్వించింది. ఇంతలో, ఒక జర్నలిస్ట్, "మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించబోమని %ూాజజ%కి %దీజజ×% ఇమెయిల్ పంపింది. ఇది అధికారిక నిర్ణయమా లేక మీ వ్యక్తిగత నిర్ణయమా?" అని అడిగాడు. సూర్య, "మీరు ఏ ఇమెయిల్ గురించి ప్రస్తావిస్తున్నారో నాకు తెలియదు, కానీ ఈ నిర్ణయం మైదానంలోనే తీసుకున్నాం. మీరు ఎప్పుడు గెలుస్తారు, చాలా బాగా ఆడినప్పుడే కదా, టోర్నీ మొత్తం బాగా ఆడాం మేం ట్రోఫీకి అర్హులం కాదా." అప్పుడు జర్నలిస్ట్ అవును అని అన్నాడు, దానికి సూర్య, "మీరు ఇప్పటికే దానికి సమాధానం ఇచ్చారు" అని బదులిచ్చారు."నేను క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి, ఛాంపియన్ జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం నేను మొదటిసారి చూశాను. మేము చాలా కష్టపడి ఈ టోర్నమెంట్‌ను గెలుచుకున్నాము. మేము దానికి అర్హులం. ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. నా ట్రోఫీలు నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్నాయి. 14 మంది ఆటగాళ్లు సహాయక సిబ్బంది అందరూ నాతో ఉన్నారు. ఇవే నిజమైన ట్రోఫీలు." అని అన్నారు. సూర్యకు టోర్నీలో వచ్చిన ఫీజు మొత్తాన్ని భారత ఆర్మీకి ఇస్తున్నట్టు ప్రకటించాడు. ఇది వివాదం అయ్యే అవకాశం ఉందంటూనే ఇదో మంచి పరిణామంగా సూర్య అభిప్రాయపడ్డాడు. దీన్ని కూడా వివాదం చేయబోరని అనుకుంటున్నట్టు చెప్పాడు. గంభీర్ పై తనకు అపారమైన నమ్మకం ఉందని, తన స్వభావాన్ని ఎప్పుడూ అనుమానించనని సూర్య వెల్లడించాడు. అతను ఇలా అన్నాడు: "ప్రతి ఓవర్, రెండు ఓవర్లు, మూడు ఓవర్లు తర్వాత, నేను డగౌట్ వైపు చూస్తాను, నేను అతని వైపు చూస్తాను, అతను ఏదో ఒకటి చెబుతాడు, ఎందుకంటే బయటి నుంచి ఆట పూర్తిగా భిన్నంగా కనిపిస్తుంది. కొన్నిసార్లు, నేను మైదానంలో ఉన్నప్పుడు, ఎవరు బౌలింగ్ చేయాలి, ఏ ఫీల్డ్ ప్లేస్‌మెంట్ చేయాలో నా మనస్సులో చాలా విషయాలు తిరుగుతూ ఉంటాయి, కానీ అతను బయటి నుంచి ఏదైనా సిగ్నల్ ఇచ్చిన వెంటనే, నేను ఆలోచించకుండా చేస్తాను,"పాకిస్తాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో హార్దిక్ పాండ్యా లేనప్పుడు గౌతమ్ గంభీర్ శివమ్ దూబేను ఎలా నమ్మాడో కూడా భారత కెప్టెన్ మాట్లాడాడు. "మా ఇద్దరికీ ఒకరిపై ఒకరికి అంత నమ్మకం ఉంది, ఈ ఆట (ఆసియా కప్ ఫైనల్) కూడా, దురదృష్టవశాత్తు హార్దిక్ ఆడలేదు. దీంతో మాకు అదనపు బ్యాటర్ కూడా కావాలి" అని సూర్య చెప్పాడు.."శివం దుబే హార్దిక్ పాండ్యా స్థానంలో బాధ్యత తీసుకుంటాడని గౌతమ్ గంభీర్ చెప్పాడు, నేను అదే అనుకున్నాను, అని చెప్పాను. అతనే సరైన ఎంపికని అనిపిస్తుంది, నేను సరే అన్నాను. దాని గురించి మరింత చర్చించకూడదు, అతను కొత్త బంతిని బౌలింగ్ చేయనివ్వండి, అతను ఆ బాధ్యతను తీసుకోనివ్వండి అని చెప్పాడు. అతను మైదానంలో అదే అద్భుతం చేశాడు."

## అభంగాపురం గ్రామంలో ఘనంగా దుర్గాదేవికి బోనాలు అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం



**మిర్యాలగూడ సెప్టెంబర్30 అక్షర కలం**

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడుగుల పల్లి మండలం అభంగాపురం గ్రామంలో దుర్గామాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. మంగళవారం బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గ్రామస్తులు అందరూ కలిసి ఇంటింటా బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా దుర్గమ్మ అలయానికి వెళ్లారు. బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మేళ తాళాలు కోలాటాలు నృత్యాలతో బోనాలు ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో తిరుగుతూ అమ్మవారికి సమర్పించారు.అనంతరం ఆలయాల ఎదుట నిమ్మకాయలతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి మాల వేసినటువంటి స్వాములు పలువురు భక్తులు అగ్నిగుండాల తొక్కి తమ భక్తిని చాటుకున్నారు. ఈ అగ్నిగుండాలను చూసేందుకు గోగువారి గూడెం గజలాపురం పెద్దదేవలపల్లి పూసలపాడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందలాదిమంది భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ సర్వ దుఃఖాలకు మూలమైన 'అరిషడ్వర్గాలు' (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యం) దహించి వేసి ప్రశాంత జీవితాన్ని సిద్ధింపచేసే 'అగ్నిగుండాల' ప్రవేశ కార్యక్రమ%శీ% అని అన్నారు. అమ్మవారి దయతో పాడిపంటలు మంచిగా పండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామని తెలిపారు.

## పర్యాటక కేంద్రాలను సందర్శించే అవకాశం జర్నలిస్టులకు కల్పించాలి

### రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని కోరిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్... నాయకులు



**అక్షర కలం /ప్రతినిధి :**

అహర్నిశలు వార్తల కవరేజీతో మానసికంగా ఒత్తిడికి లోనవుతున్న జర్నలిస్టులకు మానసిక ప్రశాంతత కలిగేలా ఆహ్లాదకరమైన వాతావరణాలను అదేవిధంగా చారిత్రక పర్యాటక ప్రాంతాలను సందర్శించి అక్కడి విషయాలను తెలుసుకునే విధంగా అవకాశం కల్పించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరు యాదగిరి మాట్లాడుతూ రోజువారీగా జర్నలిస్టులు వార్తల సేకరణలో ఎంతో ఒత్తిడికి లోనవుతున్న విషయాన్ని టూరిజం శాఖ చైర్మన్ కు తెలియజేసినట్లు తెలిపారు.జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలకు సంబంధించిన చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ రాష్ట్ర నాయకులు వెంకటాచారి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుస్సా చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య రెండుసార్లు షేక్‌హ్యాండ్ ఇచ్చాడు

**సూర్యకుమార్?పై పాక్ కెప్టెన్ ఆరోపణలు**

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్ మరోసారి వక్రబుద్ధి ప్రదర్శించింది. మ్యాచ్ అనంతరం ప్రెస్?మీట్?లో పాల్గొన్న పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా భారత జట్టును తీవ్రంగా విమర్శించాడు. భారత్ తన చర్యలతో క్రికెట్‌ను అగౌరవపరుస్తోందని అన్న సల్మాన్, కెప్టెన్ సూర్యకుమార్?పై కూడా గంభీరమైన ఆరోపణలు చేశాడు.ఈ టోర్నీలో భారత్– పాక్ తలపడిన తొలి మ్యాచ్? నుంచే కాంట్రవర్సీలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14న జరిగిన ఈ మ్యాచ్?లో పాక్ ఆటగాళ్లకు టీమ్‌ఇండియా ప్లేయర్లు షేక్?హ్యాండ్ ఇవ్వలేదు. ఇది వివాదస్పదం అయ్యింది. ఆ తర్వాత సూపర్ 4, ఫైనల్ లోనూ టీమ్‌ఇండియా ప్లేయర్లు ఇదే ఫాలో అయ్యారు. దాయాది దేశం ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు నిరాకరించారు.ఫైనల్ మ్యాచ్ అనంతరం ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో కాసేపు హైడ్రామా జరిగింది. పాకిస్థాన్?కు చెందిన మోసిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ ప్రెసిడెంట్?గా ఉన్నారు. ఈయన ఏసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఛాంపియన్?గా నిలిచిన టీమ్‌ఇండియాకు ట్రోఫీ అందించాల్సి ఉంది. కానీ ఆయన చేతులమీదులగా ట్రోఫీ తీసుకునేందుకు మనోళ్లు నిరాకరించారు. దీంతో నఖ్వీ ట్రోఫీని తీసుకుని వెళ్లిపోయారు.ఫైనల్లో భారత్ చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయిన తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఆఘా మాట్లాడుతూ "ఈ టోర్నమెంట్‌లో భారత్? చర్యలు మమ్మల్ని చాలా నిరాశపర్చాయి. కరచాలనం చేయకపోవడం మమ్మల్ని అగౌరవపర్చినట్లు కాదు, క్రికెట్‌ను అగౌరవపరుస్తున్నారు" అని సల్మాన్ అన్నాడు."మంచి జట్లు ఇలా ప్రవర్తించవు. కానీ మేం మా బాధ్యతలను నెరవేర్చాలని కోరుకున్నాము. అందుకే ట్రోఫీతో ఒంటరిగా ఫోజులిచ్చాము. మేం అక్కడ నిలబడి మా పతకాలను అందుకున్నాము. నేను కఠినంగా మాట్లాడాలనుకోవడం లేదు. కానీ వాళ్లు చాలా అగౌరవంగా ప్రవర్తించారు" అని తెలిపాడు. కాగా, ఈ క్రమంలోనే కెప్టెన్? సూర్యపై పాక్ సారథి సల్మాన్ గంభీరమైన ఆరోపణలు చేశాడు. తనకు సూర్య రెండుసార్లు షేక్ హ్యాండ్ ఇచ్చినట్లు ప్రెస్ కాన్ఫరెన్స్ లో చెప్పాడు. "టోర్నీ ప్రారంభం కాకముందు, సెప్టెంబర్ 09న కెప్టెన్ల ప్రీ టోర్నమెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఆ సమావేశంలో మేమిద్దం కలిశాం. అప్పుడు సూర్య నాకు రెండుసార్లు షేక్?హ్యాండ్ ఇచ్చాడు. కానీ కెమెరాల ముందు మాత్రం అతడు నాతో చేయి కలపడు. అయితే అతడు తనకు ఇచ్చిన సూచనలు పాటిస్తున్నాడేమో. కానీ, ఇది అతడి వ్యక్తిగతానికి సంబంధించినది అయితే మాత్రం నాకు షేక్ హ్యాండ్ ఇచ్చేవాడే" అని సూర్యపై ఆరోపణలు చేశాడు.అలాగే టీమ్‌ఇండియా ప్రజెంటేషన్ సెషన్?లో పాల్గొనకపోవడంపైనా అఘా స్పందించాడు. "క్రికెట్?లో నేను ఇలాంటిది చూడడం ఇదే తొలిసారి. ఈ టోర్నీలో ఏదైతే జరిగిందో అది దురదృష్టకరం. అయితే ఇది ఎక్కడో ఒక చోట ఆగిపోతుందని నమ్ముతున్నాను. ఎందుకంటే ఇలాంటివి క్రికెట్ ఆటకు మంచివి కాదు. గతంలో జరిగినట్లే ఇవాళ కూడా ఏసీసీ ప్రెసిడెంటే ట్రోఫీని అందించాలని అనుకున్నారు.

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్

**సూర్యాపేట సెప్టెంబర్ 30 అక్షర కలం:**







స్థానిక సంస్థల ఎన్నికలపై మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు డివిజన్ల లో ని 23 మండలాల జడ్పిటిసిలకు ,235 ఎంపీటీసీ లకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 486 గ్రామపంచాయతీల కు, 4388 వార్డు సభ్యులకు ఎన్నికలు ఉంటాయని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మొదటి విడత సూర్యాపేట డివిజన్ సంబంధించి అక్టోబర్ 9న ,2 వ విడత కోదాడ, హుజూర్నగర్ కు సంబంధించిన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు 4403 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ,జెడ్ పి టి సి ఎన్నికలకు 1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 541 పోలింగ్ లొకేషన్లు ఉండగా, 3,40743 మంది పురుష ఓటర్లు ,354050 మంది మహిళా ఓటర్లు ,మొత్తం కలిపి 6,94,815 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, స్టేజి వన్, స్టేజ్ 2 అధికారులకు శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయగా, ఆర్ ఓ, పి ఓ శిక్షణ కార్యక్రమాలు మండలాల వారిగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో పివో ట్రైనింగ్స్ పూర్తి చేయనున్నమని, ఎఫ్ఎస్టీ ఎస్ ఎస్ టి ని పకడ్బందీగా అమలు చేస్తామని, ఎన్నికల ప్రవర్తనా నియమావలిని కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. ఎన్నికలకు సంబంధించిన సామాగ్రి ప్రచురించే విషయంలో ప్రింటింగ్ ప్రెస్ లు పూర్తి వివరాలను ప్రదర్శించాలని అన్నారు. మీడియాలో వచ్చే చెల్లింపు వార్తలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, అలాంటి వార్తల వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో ఖర్చుగా చూపించడం జరుగుతుందని, మీటింగ్ లు,ర్యాలీలు, ముందస్తు అనుమతి తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎలాంటి ప్రభుత్వ పథకాల మంజూరు, గ్రౌండింగ్, ప్రారంభోత్సవాలు ఉండవని, జిల్లా కలెక్టర్ మొదలుకొని కిందిస్థాయి వరకు అందరు ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేస్తారని చెప్పారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం సంసిద్ధంగా ఉందని తెలిపారు . రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జడ్పీ సీఈ అప్పారావు, డిపిఓ యాదగిరి, నల్గొండ అసిస్టెంట్ డైరెక్టర్, సూర్యాపేట డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార ఇంజనీర్ మల్లేశం, డిప్యూటీ సీఈఓ శిరీష, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ సెప్టెంబర్ 30 అక్షర కలం :**





మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లపై రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిపాదించడం జరిగిందని , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదించగా, మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు , రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల ఏజెంట్లు పోలింగ్ స్టేషన్లోనికి ఉదయం 6 గంటలకు వెళ్లాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించమని, మున్సిపాలిటీలలో ఎన్నికల కోడు అమలులో లేదని,అట్టి ఏరియాలో అభివృద్ధి పనులు అధికారులతో నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలియపరిచారు. తాగునీరు,విద్య వైద్యం కు సంబంధించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాల లోకి ఎటువంటి పార్టీ జెండాలతో ప్రవేశం లేదని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో డిపిఆర్ఓ ద్వారా తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. 48 గంటలు ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా జిల్లా పాలన యంత్రాంగానికి సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిపిఐఎం తరపున నర్సిరెడ్డి ,బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, ఆమ్ఆద్మీ పార్టీ నుండి అహ్మద్, అద్దంకి రవి, బీఎస్పీ నుండి భీం ప్రసాద్, తదితరులు హాజరయ్యారు .

# వచ్చే జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం

**సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

**సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం**

**ఏపిలో పెట్టుబడులు పెట్టేందుకు రండి**

**విశాఖ సదస్సులో ఆలచోనలు పంచుకుందాం**

**ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు పిలుపు**

**విజినరీ లీడర్ చంద్రబాబు అంటూ గోయల్ ప్రశంసలు**

న్యూఢిలీ సాంకేతిక ఆధారిత రంగాల అభివృద్దే ప్రధాన లక్ష్యం అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో 2026 జనవరిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రారంభం కానుందని వెల్లడించారు. ఏపీ 15 శాతం ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో పని చేస్తుంది.. అలాగే, భారతదేశంలో సరైన సమయంలో, సరైన రీతిలో, సరైన నాయకత్వం అందిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ.. అన్నారు. ఏపీలో సౌర, గాలి రెన్యువల్ ఎనర్జీకి అద్భుతమైన అవకాశం ఉందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా సీఐఐ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నవంబర్ 14, 15 రెండు రోజుల పాటు విశాఖపట్నంలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పెద్ద సంఖ్యలో వాణిజ్య ప్రతినిధుల బృందం రావాలని ఆహ్వానించారు. కేవలం పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం లేదు.. సరికొత్త ఆలోచనలను పంచుకునేందుకు పెట్టుబడిదారి ప్రతినిధుల బృందాలు రావాలని పేర్కొన్నారు. ఇక, వ్యాపారం నాకు కొత్తేమీ కాదు.. విశాఖలో ఏడు సార్లు భాగస్వామ్య సదస్సులు నిర్వహించడమే నా నిబద్ధత ఏమిటో స్పష్టమౌతోంది.. ప్రతి సారి దావోస్ లో జరిగే సదస్సుల్లో పాల్గొంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే, ఈజీ ఆఫ్ బిజినెస్ విధానంలో ఏపీ అగ్రస్థానంలో కొనసాగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్–2047 లక్ష్యంగా ఏపీ సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే మా ధ్యేయం.. ఇక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన ఓడ రేవులు ఏపీలో అందుబాటులోకి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతో వేగంగా పారిశ్రామికీకరణ జరిగే అవకాశం దేశంలో ఉంది.. హైదరాబాద్ ఎంతో నివాసయోగ్యమైన నగరం.. అత్యంత అధిక తలసరి ఆదాయం ఉన్న నగరం హైదరాబాద్.. గతంలో హైదరాబాద్ ను అలా అభివృద్ధి చేసే అవకాశం నాకు లభించింది.. మరో నగరం అమరావతిని కూడా అభివృద్ధి చేసే అదృష్టం నాకు దొరికింది.. ఏపీలో పుష్కలంగా నదీ జలాల లభ్యత ఉందని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఢిల్లీలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్ లో పాల్గొన్న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. చంద్రబాబు నా పెద్దన్న.. సంస్కరణల ఆర్కిటెక్ట్ అని పేర్కొన్నారు. ఇక, ఐటీ రంగంలో చంద్రబాబు కృషి ప్రశంసనీయం.. ఈ రోజు దుర్గాష్టమి, చెడుపై మంచి విజయం సాధించిన రోజు అన్నారు. ఇక, విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 7వ సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించ బోతున్నారు. వైజాగ్ మంచి అందమైన నగరం.. పెట్టుబడులు పెట్టేందుకు అనువైన నగరం విశాఖపట్నం.. మనందరి మంచి భవిష్యత్తు కోసమే భాగస్వామ్యం అవసరం అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన జీఎస్టీ సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుంది అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ చెప్పుకొచ్చారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది అని తెలిపారు. కేంద్రం తీసుకున్న అనేక నిర్ణయాలు దేశ ప్రజల అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA





# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ : సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు. ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.







# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. "మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు. వృత్తిపరంగా తరచూ ప్రయాణాల్లో ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం కొంత మేర కోల్పోతున్నానని, కానీ నిజంగా ప్రేమించే పనిని చేస్తే కొన్ని త్యాగాలు అవసరమేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రొఫెషనల్ రేసర్‌గా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన అజిత్ ఇటీవల 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్ పోటీలో తన జట్టుతో కలిసి మూడో స్థానం సాధించగా, ఇటలీలో జరిగిన 12 రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకున్నారు. సినిమాల పరంగా ఈ ఏడాది 'పట్టుదల' మరియు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్, త్వరలో తన తదుపరి సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం.




# టిమిండియాకు చిరంజీవి, పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు.

# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హాయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. తో ఆకట్టుకుంది.





# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.

# వరసిద్ధి వినాయక దేవాలయంలో చండీహోమం



**మిర్యాలగూడ సెప్టెంబర్30 అక్షర కలం**

దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా విద్యానగర్లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో 9వ రోజున దుర్గాదేవి అలంకారం అమ్మవారికి త్రికాల పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేకించి వేద పండితులచే చండీ హెూమం విశేషంగా... అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు కేఎల్ అండ్ మూర్తి పులి కృష్ణమూర్తి శర్మ తెలియజేశారు.

# దుర్గాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం



**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కనకదుర్గ ఆలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం రోజున అమ్మవారు నిజ స్వరూపం దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు అమ్మవారి కృప ప్రజలందరికీ ఉండాలని కోరారు. దుర్గ మాతను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు.

# సాగర్ ఆంజనేయస్వామి గాట్ వద్ద స్నానం చేస్తూ యువకుడి గల్లంతు ...

**అక్షరకలం నాగార్జునసాగర్...**



స్నేహితులతో కలిసి సరదాగా నాగార్జునసాగర్ చూడడానికి వచ్చిన యువకుడు కృష్ణ నదిలో స్నానం చేస్తూ గల్లంతయ్యాడు. ఘటన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ సిఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కూకట్పల్లికి చెందిన చాణక్య 18 అనే ఇంటర్ చదువుతున్న విద్యార్థితోపాటు మరో ఐదుగురు విద్యార్థులు మంగళారం మధ్యాహ్నం నాగార్జునసాగర్ ను చూడడానికి వచ్చారు. ఈ క్రమంలో కొత్త బ్రిడ్జి సమీపంలోని ఆంజనేయ స్వామి పుష్కర్ ఘట్ వద్ద అందరూ కలిసి ఫోటోలు దిగుతూ సిమ్మింగ్ చేస్తుండగా చాణిక్య నది ప్రవాహంలో పడి గల్లంతయాడు. పక్కనే ఉన్న స్నేహితులంతా చాణిక్యను కాపాడేందుకు ప్రయత్నించగా ఫలితం లేకుండా పోయింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో గల్లంతైన విద్యార్థి కోసం పోలీసులు ఎస్డిఆర్ ఎఫ్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సాగర్ సీఐ శీను నాయక్ మాట్లాడుతూ కృష్ణా నదికి సుమారు ఆరు లక్షల క్యూసెక్కుల భారీ వరద వస్తున్న కారణంగా కృష్ణ నది సమీపంలో ఎవరు నీటి వద్దకు వెళ్లొద్దని సూచించారు. సెల్ఫీ మోజులో పడి ప్రాణాలు తీసుకోవద్దని , విహారయాత్ర విషాదం కావద్దని కోరారు.. గల్లంతయిన చాణిక్య స్నేహితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సాగర్ ఎస్సై ముత్తయ్య తెలిపారు. నాగార్జునసాగర్ కృష్ణా నది పరిసర ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అవి లేనందున విహార యాత్రకు వచ్చిన సందర్శకులు సెల్ఫీ మోజులో నీటిలో దిగి ప్రమాదానికి గురి కావడం జరుగుతుందని పుష్కర ఘాట్ ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మునిగినట్రాన్స్ఫార్మర్స్ ను కూలిన స్థంబాలను యుద్ధ ప్రాతి పదికన పునరుద్ధరించాలి..- మంత్రి వాకిటి శ్రీహరి.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( అక్షర కలం)**

మక్తల్. కృష్ణ భీమా నది వరద ఉధృతికి నీట మునిగిన ట్రాన్స్ఫార్మర్స్ ను కూలిన స్థంబాలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దించాలని విద్యుత్ అధికార్లను రేవేన్యు అదికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. మంగళవారం కృష్ణ మండలం లోని నది పరివాహక ప్రాంతంలో వరద ఉధృతికి గురైన సుగురులింగంపల్లి. కుసుమూర్తి.తంగిడిగి. దత్త భీమేశ్వరాలయాన్ని. హిందూపూర్. గ్రామాలను పర్యటించారు.నీట మునిగిన నివాసాలు వంటలు పోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్తో మంత్రి వాకిటి శ్రీహరి ఫోన్లో చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణా.బీమా నదులు ఉగ్రరూపం దాల్చింది. అక్కడి ప్రాజెక్టులు దాదాపు ఆరున్నర లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్,కుసుమూర్తి,సూగుర్ లింగంపల్లి,తంగిడి, హిందూపూర్, కుసుమూర్తి, మారుతి నగర్ ప్రాంతాలు



నీట మునిగాయని.వరద వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలర్ట్ చేసి వలద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడే బల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి మెమోరి పాఠశాల్లొ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు.త్వరితగతంగాచర్యలు తీసుకోవాలి అని ఆదేశించండంతొ ఎలాంటి ప్రాణనష్టం తప్పిందు.అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ (2008-09) సంవత్సరంలో 7 నరా లక్షల పై చిలుకు భారీ వరద వచ్చిందని.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది.దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడంతో అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదన్నారు. ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలి.యువత ఏమరు పాటుగా ఉండకూడదన్నారు.వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గాక నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్కు ఎమ్మార్వోకుఆదేశించారు. నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుధన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ. పోలీసులు. విద్యుత్ అధికారులు .పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

## ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

## - కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్,30 (అక్షర కలం):**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.




ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. , జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు.

నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

# పేదలకు సేవ చేయడంలోనే ఆనందం











గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,అరుణ దంపతులు.

నిరుపేదల పక్షపాతి గాంధీజీ ఫౌండేషన్

గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22వ నెల సరుకుల పంపిణీ

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం.

**నల్లగొండ : సెప్టెంబర్ 30 అక్షర కలం:**

రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు గత 22 నెలలుగా గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ"కార్యక్రమంను చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో 20 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,అరుణ లు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామన్నారు. ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమన్నారు.గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని,పేదలకు సేవ చేయడంలోనే ఆనందం మరి ఎక్కడ లభించదని వారు చెప్పారు.మా గాంధీజీ విద్యాసంస్థల ద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యనందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,కోడి ప్రీతి,కోడి శృతి,బోడ యాదయ్య,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి....

## గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్..

**అక్షర కలం/ ప్రతినిధి :**

ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు . వృత్తి పనిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులు సామాజికంగా ,ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురవడమే కాకుండా మన భవిష్యత్ తరాలకు అందాల్సిన విద్య వైద్యం లో వెనకబడి పోతున్నారని అన్నారు .వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి వృత్తి కూడా మన నుండి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి తెలిపారు .గొర్రెల మేకల పెంపకం దారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మన వృత్తికి రక్షణ కల్పించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి అని అన్నారు .ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రెండు లక్షలతో గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీడీలు గట్టి పెండింగ్ లో ఉన్నటువంటి గొర్రెల పెంపకం దారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్రీజింగ్ చేసిన పెంపకం దారుల బ్యాంక్ అకౌంట్ లను వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

### 559, 1016 జీవోలను అమలు చేయాలి

ఫారెస్ట్ భూములలో జీవాలను మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు .ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించి,రాష్ట్ర ఫెడరేషన్ కు నిధులు కేటాయించి తద్వారా ప్రాథమిక సొసైటీలను అభివృద్ధి చేయాలని కోరారు. కుటుంబాలపై ఆధారపడ్డ




రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థినీ విద్యార్థులు ఇతర రంగాల్లో పనిచేస్తున్నటువంటి కురుమ యాదవుల కుటుంబాల సమస్యలను కూడా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు . ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ,గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు మాలిగా యాదయ్య , జిల్లా నాయకులు నెల్లికంటి రాఘవేంద్ర , ధనంజయ్ , శివర్ల సత్తయ్య , ముక్కామల యాదయ్య నెల్లికంటి నరసింహ, మర్రి రామలింగయ్య, మెట్టు నరసింహ, కంపే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అందించిన సేవలకు ధన్యవాదాలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం సిబ్బంది

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది జిల్లాలో అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ధన్యవాదాలు తెలిపారు.ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం జిల్లాలో 3 నెలలుగా సేవలు అందించి తిరిగి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ లోని వారి ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్.డి.ఆర్. ఎఫ్. సిబ్బంది జిల్లాలో మూడు నెలల పాటు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు. మూడు నెలల పాటు జిల్లాలో ఉండడంతో జిల్లా యంత్రాంగం ధైర్యంగా ఉందని, భారీ వర్షాలు సందర్భంగా చింతకానిలో వరద సమయంలో నదిలో చిక్కుకున్న సంఘటన సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందని, అంతేకాకుండా ఎన్డిఆర్ఎఫ్ బృందం, ఆపద మిత్రులకు శిక్షణ అందించి ఆపద సమయంలో తీసుకోవాల్సిన మెళకువలు అందించి నిష్ణాతులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయాయి

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, చంద్రావతి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కాంగ్రెస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరిపోయాయని, ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వారిపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు వేధింపులకు గురి






చేయడంతో బానోత్ రవి ఆత్మహత్యకు యత్నించడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,బానోత్ చంద్రావతి, జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితర నాయకులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు.ఈ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రధాన పక్షానికి చెందిన నాయకులను రాజకీయంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే,వార్తలు రాసే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడం రాష్ట్రమంతటా కూడా నిత్యకృత్యంగా మారిందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.అధికార పార్టీ నాయకుల దురాగతాలను వ్యతిరేకిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని బీఆర్ఎస్ శ్రేణుల నుంచి వత్తిళ్లు ఉన్నా కూడా శాంతియుత పరిస్థితులకు భంగం కలుగొద్దనే ఉద్దేశంతో ఆగిపోయామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీఆర్ఎస్ నాయకుడు రవిని వేధిస్తున్న వారిపై పోలీసులు ఇప్పటి దాక కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు.అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసులను ప్రయోగించి బీఆర్ఎస్ వారిపై ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ విజయఢంకా మోగించడం తథ్యమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం రవిచంద్ర,మధు, వెంకటవీరయ్య, ఉపేందర్ రెడ్డి, చంద్రావతి,కమల్ రాజ్,ఉప్పల వెంకట రమణ,ఖమర్,బెల్లం వేణు తదితర నాయకులు నగర పోలీసు కమిషనర్ సునీల్ దత్ ను కలిసి రవిని వేధింపులకు గురి చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలంటూ వినతిపత్రం అందజేశారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి.... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి







## బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**అక్షర కలం/ బోనకల్:**

అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాలో చేపట్టిన సమీకృత గురుకులాల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యే లాగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్, మంగళవారం బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నిర్మాణ స్థలంలో జరుగుతున్న పనులను మ్యాప్ ప్రకారం పరిశీలించారు. అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని, ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాల మేరకు నిర్మాణ పనులు ఉండాలని అన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మిస్తున్నట్లు, విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేసినట్లు, ఈ గురుకులంలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆకాడమిక్ బ్లాక్ మార్చి లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని బ్లాకులకు సంబంధించి డ్రాయింగ్ లు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి, ఎంపీటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి








## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ సెప్టెంబర్ 30 అక్షర కలం :**

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఓ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు .పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన స్టాచ్యుటరీ ,నాన్ స్టాచ్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను సరిపోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తీసుకున్న డబ్బులు ఇస్తావా, మతం మారుతావా?

## ఇంటెలిజెన్స్ దర్యాప్తు చేస్తే కుట్ర బట్టబయలు .

## కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల పరిధిలో ఘటన .

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( అక్షర కలం)**

ఇవ్వని డబ్బులకు దొంగ ప్రామిసరీ నోట్లు రాయించుకొని ఓ వ్యక్తి సూసైడ్ చేసుకొని చనిపోవడానికి కారకుడు అవ్వడంతో పాటు పాకిస్తాన్ నుండి మాకు డబ్బులు వస్తాయి నువ్వు మతం మారుతావా లేదా తీసుకున్న డబ్బులు ఇస్తావా అంటూ మద్దూర్ పరిధిలో ఓ వర్గానికి చెందిన వ్యక్తి మరో వర్గానికి చెందిన వ్యక్తినీ భయభ్రాంతులకు గురి చేశాడని బిజెపి సీనియర్ నేత నాగురావ్ నామాజీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ తో కలిసి నామాజీ మాట్లాడారు. మా దగ్గర 10 కేజీల బంగారు నాణేలు ఉన్నాయి? నెలనెల పాకిస్తాన్ నుంచి డబ్బులు వస్తాయి ఆ డబ్బుతోనే ఫామ్ హౌస్ ....కార్లు... బంగ్లాలు కట్టుకున్నామని ఓ వ్యక్తి మరో వర్గానికి చెందిన వ్యక్తులను ఉసిగొల్పి బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నాడని నామాజీ ఆరోపించారు. ఇంత పెద్ద భారీ కుట్ర




జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికే ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని మరో వ్యక్తి ప్రాణభయంతో 17 పేజీల సూసైడ్( జరిగిన తతంగం) నోట్ రాసి గత వారం రోజుల కింద అజ్ఞాతంలోకి వెళ్లాడని చెప్పారు. ఈ విషయంపై జాతీయ ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆశ్రయించి ఈ కుట్ర కారకులపై కఠిన చర్య తీసుకునేలా ముందుకు కొనసాగుతామన్నారు. ఇంటలిజెన్స్ లోతుగా దర్యాప్తు చేస్తే కానీ దీని మూలాలు... కుట్ర విషయాలు బయటకు వచ్చే అవకాశం లేదన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: పోలీసు, రెవిన్యూ అధికారులు.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్,30, (అక్షర కలం)**

ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు,






వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.



# మూడుసార్లు ఉత్తమ ఉద్యోగినిగా ఉలవల లక్ష్మీ



**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ఈ ఈ మధుకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మరియు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగైన ఉలవల లక్ష్మి ఇరవై ఐదుఏళ్ళు గా ఉద్యోగినిగా పనిచేస్తూ మూడుసార్లు ఉత్తమ ఉద్యోగిని గా అవార్డు పొంది, వారి అమూల్యమైన సేవలు అందించి పదవి విరమణ పొందుతున్నందుకు ఐ టి డి ఏ కార్యాలయంలోని ఇంజనీరింగ్ విభాగంలో అభినందన వేడుక సభ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ కొత్తగా వచ్చిన ఈ ఈ కిఅభినందనలు తెలుపుతూ, ఉద్యోగ విరమణ పొందుతున్న లక్ష్మీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాతికేళ్లుగా ఒక చిన్న రిమార్క్ లేకుండా, సేవలందించినందుకు గానుప్రశంసాపత్రము దించి,శాలువా,పూలదండలతో గౌరవించి ,వారికి మా కార్యాలయం తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ డేవిడ్ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధుకర్,డి ఈ హరీష్, మరియు కార్యాలయ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# సుభాష్ నగర్ కాలనీలో తొమ్మిదవ రోజు నిమగ్న కార్యక్రమం



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం భగవంతు శ్రీ దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా తొమ్మిదవ రోజు బతుకమ్మ ఆటపాటలతో శ్రీమతి చీమకుర్తి. సీతామాలక్ష్మి సారధ్యంలో బతుకమ్మ ఆటపాటలతో అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించి గోదావరి నిమజ్జన కార్యక్రమానికి కూడా పూర్తి చేసుకొని గోదావరి మాతకుహారతికార్యక్రమంనిఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ వారు పిల్లలు పెద్దలు మహిళలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈఒక్కకార్యక్రమానికిగౌరవ అధ్యక్షులు సీమకుర్తి వెంకటనారాయణ, రేగుముడి వెంకటేశ్వర్లు, సీమకుర్తి లక్ష్మీనారాయణ, చీమకుర్తి గోపి వరప్రసాద్, చీమకుర్తి సాయి ప్రకాష్, రామకృష్ణ, ఎస్ కే సైదులు, వలి,హిళలు సీమకుర్తి వెంకట నరసమ్మ, రేపు ముడి జానకమ్మ,రేగుముడి లక్ష్మి, రేగుముడి హరిణి, సీమకుర్తి స్వరూప రాణి, సీమకుర్తి దుర్గ భవాని, సీమకుర్తి ఐశ్వర్య, తాళ్లూరి నర్సమ్మ, రమ్య, కవిత, నాగరత్నమ్మ,బిందు, కోటేశ్వరి, అనసూర్య, పప్పి,మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# నందికొండ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ...



**అక్షర కలం ప్రతినిధి :**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకుని మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అన్నసంతర్పణ ను ప్రారంభించారు. అనంతరం శ్రీను నాయక్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ సభ్యులైనటువంటి షేక్ కాశీం సోదరులను అభినందించారు. కులమతాలకతీతంగా భారతీయ సాంప్రదాయాలను గౌరవిస్తూ గణేష్ నవరాత్రులతో పాటుగా, దేవి నవరాత్రులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుండటం ఎంతో గర్వకారణం అని , దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు షేక్ ఖాసిం, చంద్రశేఖర్, తేజ ,శివ,నాగూర్, ప్రవీణ్, మురళి, ఫిరోజ్, దుర్గ, కార్తీక్ ,నాని, రాము, నితిన్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ లో భారీగా కాషాయ జెండా ఏర్పాటు..

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30, (అక్షర కలం)**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో దసరా పండగ సందర్భంగా ముందస్తుగా మంగళవారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో భారీగా కాషాయం జెండాను ఏర్పాటు చేశారు. దసరా పండుగ రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మరికల్ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# వ్యవసాయ సంక్షోభానికి కారణం అవుతున్న బీజేపీ విధానాలను వ్యతిరేకించండి. టీ. సాగర్.






## పత్తి దిగుమతి పై ఎత్తివేసిన పదకొండు శాతం సుంకాన్ని పునరుద్దరించాలి... వి. ప్రభాకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( అక్షర కలం)**

పత్తి పై ఎత్తి వేసిన పదకొండు శాతం సుంకం పునరుద్దరణ చేయాలనీ, వ్యవసాయ సంక్షోభానికి కారణం అవుతున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం )ఆధ్వర్యంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకెఎస్) జిల్లా అధ్యక్షులు భగవంతు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంజలయ్య అధ్యక్షతన స్థానిక మెట్రో పంక్షన్ హాల్ నందు జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ. సాగర్ మాట్లాడుతూ ఆగస్టు పదిహేనున నరేంద్ర మోడీ ఎర్రకోట పై జండా ఎగురవేస్తూ నేనెప్పుడూ మన దేశ రైతుల వైపే ఉంటానని మాట ఇచ్చాడు. కాని మరుసటి రోజే పత్తి పై ఉన్న పదకొండు శాతం సుంకాన్ని ఎత్తివేశాడు. ఇది రైతులకు చాలా నష్టాదాయకం. అమెరికా ఉపాధ్యక్షులు జేడీ వాన్స్ భారత్ లో పర్యటించి పోయిన పది రోజుల తరువాత వంటనూనెలపై పది శాతం ఉన్న సుంకాన్ని ఎత్తివేశారు మన మోడీ. ఇలా అమెరికాకు తలొంచి అన్నీ వస్తువులపై సుంకం ఎత్తి వేయడం ద్వారా మన దగ్గర ఉండే పెద్ద పెద్ద మిల్లు దారులు అమెరికా పత్తినీ, వంటనూనెలను దిగుమతి చేసుకోవడం మూలంగా మన దేశ పత్తి రైతులు, అయిల్ రైతులు చాలా నష్టపోతారు. దిగుమతి సుంకాలు అనేవి ఇప్పటి వరకు మన దేశా రైతంగానికి రక్షణ కవచం లు ఉన్నాయి వాటిని ఇప్పుడు ఎత్తివాశాడు. విశ్వాగురు గా చెప్పుకుంటున్న మన మోడీ అమెరికాకు బయపడి విశ్వ పిరికివాడుగా మారిపోయాడు. ఇది మన దేశ రైతన్నలు అర్థం చేసుకోవాలి అన్నారు. ఎప్పుడూ స్వదేశీ అని జపం చేసే మోడీ పరివారం విదేశీ దిగుమతులు పెంచి మన స్వదేశరైతులను ఆత్మహత్యల వైవు నేడుతున్నది అన్నారు. గతంలో మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఎలా తిప్పికొట్ట గలిగినమో ఇప్పుడు సుంకం ఎత్తివేతకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మోడీని, ఆయన విధానాలను వెతిరేకస్తూ ఎస్ కె యం ఆధ్వర్యంలో ప్రచారం చేయాలనీ పిలుపునిచ్చారు. ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ మాట్లాడుతూ

గత ఎన్నికల ప్రచారంలొ మోడీ దేశ రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడుతానని వాగ్దానం చేశాడు కాని తీరా ఆచరణలో రెండితల ఆదాయం కోల్పోయేలా వ్యవహారిస్తున్నాడు. ఇతర దేశాల్లో వ్యవసాయానికి పెట్టుబడికి రెండింతలు ధర ఇస్తారు కాని ఇక్కడి మోడీ రాను రాను సబ్సిడీలను ఎత్తివేసి కార్పొరేట్ లకు పదహారు లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసాడు. ఇదెక్కడి జాతీయత, దేశభక్తి అని ప్రశ్నించారు. సామ్రాజ్యవాదులకు లొంగిపోయి గులాం చేస్తున్నాడు మన మోడీ. అమెరికా దిగుమతులు నిలుపుదల చేసి మన వ్యవసాయాన్ని ప్రోత్సాహించడం లొ మోడీ ఎందుకు బయపడుతున్నారు. మన దేశ రైతులకు సబ్సిడీలు ఇస్తే మన దేశం కదా బాగుపడేది. కాని అలా చేయకుండా మన దేశంలో కి పత్తి దిగుమతిని, వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాము. ప్రస్తుతం మొక్క జొన్నలు కూడా దిగుమతి చేసుకోవాలని అమెరికా వత్తిడి చేస్తున్నది దీనికి కూడా మోడీ గారు లొంగిపోయాడు. ఇవే కాకుండా గత ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు ఇవ్వలేదు, మహిళకు రక్షణ కల్పిస్తా అన్నాడు, నల్ల ధనం తెచ్చి అకౌంట్ లలో పదిహేను లక్షలు వేస్తాను అన్నాడు ఏది లేకుండా ఇరువై నాలుగు గంటలు మతం, కులం, జప చేస్తూ ఎన్నికల్లో లబ్ది పొందుతున్నాడు ఇది మన గమనించాలి అన్నాడు. వ్యవసాయం నేడు సంక్షోభం లోకి వెళుతుంది అంటే కచ్చితంగా మోడీ విధానలే కారణం అంటూ వాటిని రైతంగం గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐయూకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి రాము మాట్లాడుతూ ప్రస్తుతం మన రైతులు పత్తి వేసిన మరుసటి రోజు నుండి అతివృష్టి వల్ల వర్షాలు కురువడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరో వైపు పాలకులు వ్యవసాయ వ్యతిరేకవిధానాలు పాటించడంతో రైతులు నష్టపోతున్నారు. అంటే రెండూవైపులా నష్టపోయేది రైతంగం అన్నారు. గత కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఆసరాగా చేసుకొని అధికారం లోకి వచ్చిన మోడీ నేడు అభివృద్ధి పై ఏ మాత్రం ముందుకు వెళ్లకుండా దేశం వెనక పడడానికి కారణం ముస్లిమ్స్ నవాబులె లేదా బ్రిటిష్ వారే లేదా నెహ్రూ గారే అంటూ తన అసమర్థత ను ఇతరులపై నెట్టివేస్తున్నాడు. ప్రశ్నించిన వారిని దేశాద్రోహులాగా, టెర్రరిస్ట్ లు గా ముద్రలు వేస్తూ విషయాన్నీ పక్కదారి పట్టిస్తున్నాడు అన్నారు. మత విద్వేషాలు సృష్టించి మనుషులను వేరుగా చేస్తున్నాడు. తప్పితే అభివృద్ధి చేసింది లేదు అన్నారు. మోడీ మన దేశంలో కి దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు మన రైతులు పండించే శక్తి సమర్థ్యులు ఉన్నాయి కాని వారిని ప్రోత్సాహించకుండ ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు అంటే సామ్రాజ్యవాదులకు లొంగిపోయి మన దేశ రైతంగాన్ని ఆత్మహత్యల వైపు నెట్టడమే తప్పితే ఇంకోటి కాదు అన్నారు. ఇట్టి విషయాలను ప్రశ్నించ్చిన వారిని పాసిస్ట్ విధానాలతో అణిచి వేస్తున్నది అన్నారు. కావున అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకొని మన దేశ రైతంగాన్ని చైతన్య వంతం చేసి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. ఈ కార్యక్రమం లొ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి బి. యాదగిరి, గోపాల్, మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్,సిపిఎం జిల్లా నాయకులు పి ఆంజనేయులు, ఏఐపికెఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శి లు సలీమ్, ప్రశాంత్. టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రాము, టి యుసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్పల్లి రాము, మాజీ వైస్ ఎంపీపీ మహేష్ రైతు సంఘం నాయకులు చెన్నారెడ్డి, కొండా నర్సింహులు, నారాయణ, ఆనంద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, మండల గుర్తింపు ప్రకారం 20 జెడ్పీటీసీలు, 283 ఎంపీటీసీలు, 1580 ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లు, 593 ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 40 జోనల్ అధికారులు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, 16 ఎస్.ఎస్.టి.టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 10 నాటికి ఉన్న ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మందికి ఓటు వేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నామని, ప్రతి విడతలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నుండి వెంటనే అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బురహాన్ పురం దుర్గ మాత అమ్మ వారి వద్ద కమిటి సభ్యుల ఆధ్వర్యములో మహా అన్నదానం





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం బస్ డిపో రోడ్ లో ఎస్ బి ఈవెంట్ యూత్ ఆద్వర్యములో దుర్గ నవరాత్రులు ఘనంగా నిర్వహించారు కుంకుమ పూజ సరస్వతి పూజలు భక్తి శ్రద్ధలతో మహిళలు పిల్లలు ఘనంగా చేశారు తొమ్మిదవ రోజు సందర్భముగా మహా అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం,తోట రామారావు,రాపర్తి బన్ను,కమిటి సభ్యులు మేకల శంకర్ రావు,మేకల భార్గవ్ మేకల ఉమా దరిపల్లి భాస్కర్,దరిపల్లి లీలావతి,దరిపల్లి ఉత్తేజ్,జడేజి రాహుల్ కాలు,మాటేటి సన్నీ,దాసరి కమల్, శ్రీనాథ్, కిషోర్,వెంకట సాయి , గోపి, అమన్, సిద్ధు ,నిఖిలేష్,నాగేంద్రబాబు,తనోజ్, జస్వత్,దీక్షిత్,కార్తీక్,పాల్గొన్నారు



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన ఖమ్మం పోలీస్ కమిషనర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎం ఏ.రహీమాన్, ఏ సి పి, వైరాపి.సత్యనారాయణ, ఎస్సై (ఐటి, కోర్ టీమ్) వి. వెంకటేశ్వర్లు, ఎస్సై (వి ఆర్), ఎండి. సలీమ్, ఆర్ ఎస్ ఐ, సి ఏ ఆర్, జె.వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ, ఏన్కూరు పిఎస్, ఎస్.కె. సయాద్ హుస్సేన్, హెచ్ సి, సి ఎస్ బి, శ్రీమతి జి. కాంతి, ఎస్ ఆర్, అసిస్టెంట్ సి పి ఓ, ఖమ్మంఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఆర్ ఐ కామరాజు పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పేటలో..... కుక్కల నుండి చిన్నారులను కాపాడండి....

పేట జిల్లా అధికారులకు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ వినతి....





**నారాయణపేట జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్, 30, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీ, శాసన్ పల్లి రోడ్డు, గాంధీ నగర్ ,సింగర్ వీధులలో కుక్కల బెడద ఎక్కువ అయ్యిందని వాటి నుండి చిన్నారులను కాపాడాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ మున్సిపల్ కమిషనర్, పేట జిల్లా అధికారులను కోరారు. వీధిలో కుక్కలతో పాటు పిచికుక్కలు సైతం తిరుగుతున్నాయని వాటిని పట్టుకోవాలని అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆమె గుర్తు చేశారు. అంతేకాక చిన్నారులు ఒంటరిగా వెళుతున్నారని వారిపై దాడి చేసే అవకాశాలు ఉన్నాయని వెంటనే కుక్కలను పట్టుకోవాలని అన్నారు. వాటి అరుపులతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఆ వీధి ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. అంతేకాక రేబిస్ వ్యాధి రోజురోజుకు కుక్కల నుండి పెరుగుతుందని దీని ద్వారా చిన్నారులకు సోకే అవకాశాలు ఉన్నాయని వెంటనే కుక్కలను పట్టుకుని వాటికి చికిత్సలు నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులను కోరారు.

# రాజకీయ పార్టీకి షోకాజ్ నోటీసులు.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, , సెప్టెంబర్,30, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలో నమోదైన గుర్తింపు లేని రాజకీయ పార్టీల జాబితాలో ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ ఎన్నికలలో పోటీ చేయనందున తగిన నిరూపణకు షోకాజు నోటీసు జారీ చేయడమైనదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అంతేకాకుండా సంబంధిత పార్టీలకు షోకాజు నోటీసు అందించాలని తెలిపారు. హైదరాబాద్ సీఈవో నుండి అందుకున్న సూచనల ప్రకారం రిజిస్టర్డ్ గుర్తింపు పొందని రాజకీయ పార్టీల గురించి జతపరచబడిన షోకాజు నోటీసును ప్రముఖంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు ఆయా రాజకీయ పార్టీలు వారి వివరాలు కాక వివరాలను గడువులోగా తెలియపరచనందున 8 10 2025 నాడు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు హాజరై వివరాలు తెలపాలని అన్నారు.

# విద్యాశాఖపై సమీక్ష సమావేశం

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, , సెప్టెంబర్ ,30, (అక్షర కలం)**





నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మంగళవారం (30 సెప్టెంబర్) విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ సమావేశంలో పలు అంశాలను పరిశీలిస్తూ, అక్టోబర్ 15 లోగా ప్రతి అంశంలోనూ స్పష్టమైన పురోగతి సాధించాలి అని అధికారులను ఆదేశించారు.

సమీక్షలో చర్చించిన ముఖ్యాంశాలు:

విద్యార్థుల నమోదు (%జుఅతీశ్రీఎవత్%): ఆధార్ లింకేజీ, ఆమోదాలు, మిస్సింగ్ స్టూడెంట్స్ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ప్రాథమిక వసతులు: పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు లేని చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రాప్‌బాక్స్ అప్‌లోడ్స్ హాజరు: ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాలు పెంచి, పెండింగ్ ఉన్న రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఆధార్ ఆపార్ జనరేషన్: ప్రతి విద్యార్థి ఆధార్ ధృవీకరణ పూర్తయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.స్కూల్ యూనిఫార్ములు: అన్ని విద్యార్థులకు జతల వారీగా దుస్తులు సకాలంలో పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంటర్నెట్‌కంప్యూటర్ రిపేర్లు: అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు.కేజీబీవీల్లో సిబ్బంది నియామకాలు: ఖాళీగా ఉన్న నాన్-టిచింగ్ పోస్టులను నియమావళి ప్రకారం తక్షణమే భర్తీ చేయాలని సూచించారు.సివిల్ వర్క్స్: కేజీబీవీల మరమ్మత్తులు, భవితా సెంటర్ల పనులు, భవనాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఒక పేడ్ మాకే నామ్' కార్యక్రమం: మొక్కలు నాటడంలో అన్ని పాఠశాలలు 100%గా పాల్గొనాలని, కనీసం 100 మొక్కలు నాటి ఫోటోలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. %ూవీ ూుూనాూచీ (వీణవీ%): విద్యార్థుల భోజన సరఫరా, ఆరోగ్య పరీక్షలు, న్యూట్రిషన్ గార్డెన్ల ఏర్పాటులో లోపాలు సరిచేయాలని ఆదేశించారు.

ప్రోగ్రామ్స్: పాఠశాలల్లో ఫంక్షనల్ రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో పాటు, ఖాన్ అకాడమీ వనరులను వినియోగించుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ మీటింగ్స్ లైబ్రరీలు: ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థుల పఠన అలవాట్ల పెంపు కోసం లైబ్రరీ పీరియడ్స్ తప్పనిసరి చేయాలని చెప్పారు.

పీఎంఎస్‌హెచ్‌ఆర్‌ఐ బడ్జెట్: సంబంధిత మండలాలు వెంటనే బిల్లులు సమర్పించాలని ఆదేశించారు.

ప్రోగ్రామ్‌లు: నాన్-లిటరేట్ నమోదు, అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యకలాపాలను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఎంఇఓ, సీహెచ్చెమ్, హెడ్మాస్టర్స్, ఉపాధ్యాయుడు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా విద్యా రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నిర్దేశించిన అక్టోబర్ 15 గడువు నాటికి ప్రతి అంశంలో ఫలితాలు కనబడాలని స్పష్టమైన గడువు విధించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, ఏఎం ఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎస్వో నాగార్జున, నర్మద మరియు అన్ని మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# దసరాకు.. ముక్కా, సుక్కా.. లేనట్టేనా....?

## - గాంధీ జయంతి నాడే దసరా పండుగ....

**కొల్చారం, సెప్టెంబర్ 30( అక్షర కలం):-**





తెలంగాణాలో పండుగ, పబ్బం, ఇంట్లో ఫంక్షన్.. బంతి ఏదైనా మాంసం, మందు లేనిదే కిక్కు ఉండదు. ఆద్ ఓ అనవాయితీగా వస్తుంది. ఇక దసరా అంటే సాధా రణంగా ఒక కిక్కు. ఏ పండగకి లేనంతగా దసరా పండుగకు అంత జోష్ ఉంటుంది. ఇదే రోజు చుక్క ముక్క ఉండాల్సిందే. అంతేకాకుండా పల్లె పట్టణం లేకుండా మద్యం ఏరులై పారుతోంది. కుటుంబ






సభ్యులంతా మద్యం మత్తును గమ్మత్తుగా ఎంజాయ్ చేస్తుంటారు. మద్యంతోపాటు మటన్, చికెన్, ఫిష్. ఫ్రాన్స్ ఉండాల్సందే. అయితే ఈసారి దసరాకు ముక్క చుక్కపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## - ఒకే రోజు గాంధీ జయంతి.. దసరా.....


అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు నాడే దసరా పండగ కూడా వస్తోంది. ఈ నేపథ్యంలో మద్యం, మాంసం విక్రయాలపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. సాధారణంగా గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలు మూసి వేయడం అనవాయితీ. అయితే అన్ని పండుగల మాదిరిగా దసరా ఉండదు. ఆ రోజున చాలా మందికి చుక్క లేనిదే.. ముద్ద తిగదు. అందుకోసం అక్టోబర్ 2న మద్యం, మాంసం విక్రయాలపై అధి కారులు తర్జన భర్జన పడుతున్నారు. అక్టోబరు 2న మద్యం, మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశించాలా..? మినహాయింపు ఇవ్వాలా..? అనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు..

## - మాంసానికి మస్తు గిరాకీ....

దసరాకి మాంసాహారులైన ప్రతి ఇంట్లో ముక్క ఉండాల్సిందే.. గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, మేక పోతులను కోసి వాటాలు వేయాల్సిందే. నాటు కోళ్లు, ఫారం కోళ్లు, చేపలు, రొయ్యలకు సైతం మస్తు గిరాకీ ఉంటోంది. ఇలా ప్రచేస్తున్నార పండుగ జరుపుకుంటారు. గ్రామాలు, పట్టణాల లోని వ్యాపారస్తులు, దుకాణాదారులు, పెద్ద పెద్ద వాహనాల యాజమానులు దసరా పండుగ సందర్భంగా వారి దుకాణాలు, పరిశ్రమలు వాహనాల ముందు మేక పోతులు, గొర్రె పోతులు బలి ఇవ్వడం అనవాయితీ, ఇందుకోసం పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మేకలు, గొర్రెలు, కోళ్లు, చేపలు, రొయ్యలను వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. అయితే దసరా ఒక వేల మాంసం దుకాణాలను మూసివేసినట్లయితే ముక్కపై తీవ్ర ప్రభావం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు,

# ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ..సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట

**అక్షర కలం /భద్రాచలం**






ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి మరియు నీటిమట్టం యాభై అడుగులకు చేరి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుందని భద్రాచలం పట్టణం మరియు ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలను గోదావరి యొక్క వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాల ప్రజలు మరియు భద్రాచలం పట్టణం యొక్క ప్రజల యొక్క భద్రత మా ముందున్న ప్రాధాన్యత అని, అందుకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు చెరువులు వాగులు, కాలువల వద్దకు వెళ్లకూడదని, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు గోదావరి పరిసర ప్రాంతాలలో మరియు కరకట్ట, స్నాన ఘట్టాల వద్ద సరదాగా సెల్ఫీలు లేదా వీడియోలు షూట్ చేయడానికి వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోవద్దని అన్నారు. ప్రజలు నది తీరాలకు దూరంగా ఉండి అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఏమైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఈ ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం భద్రాచలం 08743-232 444, వరదల కంట్రోల్ రూమ్ 7981219425, జిల్లా కలెక్టర్ కార్యాలయం పాల్వంచ 08744-241950, ఐటీడీఏ కార్యాలయం భద్రాచలం 7995268352 వరదల కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజల కొరకు అధికారులు 24 గంటలు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నారని, వరద ఉధృతి ఎక్కువైతే ముంపునకు గురి అయ్యే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అధికారులు పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గోదావరి కరకట్ట ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎవరు కరకట్ట ప్రదేశాలకు వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కనగల్లు మండలం, రామచంద్రాపురం గ్రామానికి చెందిన డా. ఇరిగి ఉమాశంకర్ కు గొప్ప గౌరవం...

**అక్షర కలం/ ప్రతినిధి :**



జలంధర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం..!ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీ–టెక్, ఐఐటి బాంబే నుంచి పీహెచ్డీ పూర్తి...అమెరికా యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో పోస్ట్ డాక్టోరల్ రీసెర్చర్‌గా సేవలు..పాలిమర్ నానో రాడ్ కంపోసిట్స్, అల్ట్రా సాఫ్ట్ కొల్లాయిడ్స్, బ్లాక్ కోపాలిమర్స్ పై రీసెర్చ్ లు...అమెరికన్ ఫిజికల్ సొసైటీ (చికాగో), ఎడిన్బర్గ్ యూనివర్సిటీ (స్కాట్లాండ్) కాన్ఫరెన్స్‌లలో ప్రసంగాలు..పేదరికాన్ని జయించి, సాంఘిక సంక్షేమ హాస్టల్ నుంచి ప్రారంభమైన విద్యా ప్రస్థానం... 2007లో గోల్డ్ మెడల్ సాధించి, సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం పొందిన ఘనత..హర్షం వ్యక్తం చేస్తున్న పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, గ్రామస్థులు...

## ఎఫ్సీఐలో మహిళా కార్మికులకు పని కల్పించాలి.

### జనరల్ మేనేజర్ కు వినతి

**నల్లగొండ సెప్టెంబర్ 30 అక్షర కలం :**

భారత ఆహార సంస్థ గొల్లగూడ గోదాంలో పనిచేస్తున్న క్యాజువల్ మహిళా కార్మికులకు



పూర్తిస్థాయి పని కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు మంగళవారం ఎఫ్ సి ఐ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భారత ఆహార సంస్థ జిల్లా జనరల్ మేనేజర్ సువిల్ కుమార్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా భారత ఆహార సంస్థ గొల్లగూడ గోదాం లో మహిళా క్యాజువల్ కార్మికులు 40 మంది పనిచేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం కాంట్రాక్టు వ్యవస్థ వచ్చిన తర్వాత రోజుకు 20 మంది మాత్రమే అవసరమని చెప్పడంతో రెండు బ్యాచ్లుగా ఒక రోజు తప్పించి ఒక రోజు పనికి వెళుతూ నెలలో 13 రోజులు మాత్రమే పని దినాలు ఉండడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ 3 నుండి వస్తున్న కొత్త కాంట్రాక్టర్ కు 40 మందికి ప్రతిరోజు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా కనీస రోజు కూలి 600 ఇచ్చే విధంగా , పీఎఫ్ ఈఎస్ఐ నెల నెల సక్రమంగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్ ని కోరడం జరిగింది. అదేవిధంగా గోదాంలో మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు, మంచినీరు, భోజనశాల తదితర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పట్ల జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు పరిష్కారం కానీ ఎడల కార్మికులతో కలిసి ఆందోళన చేపడుతామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, మహిళా క్యాజవల్ కార్మికులు జక్కల లింగమ్మ, కొత్త ధనమ్మ, తవిటి సైదమ్మ, నల్ల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అడిషనల్ డీసీపీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: అడిషనల్ డీసీపీ ( అడ్మిన్)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.రామానుజం సోమవారం రాత్రి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

## 100 సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 30, (అక్షర కలం)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో మద్దూరు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించనైనది ఈ సమావేశంలో సంఘ సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర హిందూ వాహిని యాదిరెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థాపించినప్పటి నుండి ఆర్ఎస్ఎస్ దేశంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి హిందూ సమాజాన్ని బలోపేతం చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మి చెట్టుకు శక్తి పూజను చేయడమైనది ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు సంఘ సేవకులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి ప్రశాంత్ సూర్యప్రకాష్ కాల్ అప్ప మద్దూర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, సెప్టెంబర్ 30, అక్షర కలం:**

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి విధులు నిర్వహించేలా



ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు,శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రి ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని ,నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

**– – జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు**

**– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**









**నల్లగొండ,సెప్టెంబర్ 30 అక్షర కలం :**

విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా యస్.పి గారు ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో జిల్లా యస్.పి గారు ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,యస్బి సిఐ రాము,2టౌన్ సీఐ రాఘవరావు,ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్ఐలు సంతోష్,సూరపు నాయుడు, శ్రీను,హరిబాబు,ఆర్ఎస్ఐలు కల్యాణ్ రాజ్,రాజీవ్,అఖిల్,సాయి రామ్, సంతోష్,శ్రావణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955